# సుబ్బారావు మొదటిరాత్రి

**ఆకాశంలో ఎక్కడా మేఘాలు లేవు... పూర్తి నిర్మలంగా వినీలంగా వుంది. ఎండ మండిపోతోంది. సూర్యుడు నిప్పులు కక్కుతున్నట్లున్నాడు.**

సుబ్బారావు గుండెల్లోనూ అలాగే... అచ్చు అలాగే భగభగమని మండుతున్నట్లుంది.

అతనికి ముహూర్తాలు, మూఢనమ్మకాలు, శాస్త్రాలు పరిపడవు అయితే అందుకు వ్యతిరేకంగా అతని పెళ్ళి ముహూర్తం వడి ఎండాకాలంలో నిర్ణయించబడడమే అతనికి సుతరామూ యిష్టం లేదు. పెద్దవాళ్ళను ఎదిరించడం కూడా అతని కిష్టం వుండదు. అందుకే అతని గుండెల్లో ఆ మంటలు అలారగడం... జరుగుతోంది.

మొత్తానికి సుబ్బారావు పెళ్ళి సుందరితో పెద్దలు నిర్ణయించిన సుముహూర్తంలో రంగ రంగ వైభవంగా జరిగింది. చుట్టుపక్కాలంతా ఎన్నో మంచి దీవెనలిచ్చి వెళ్ళారు...

ఆ ముహూర్తం బలమో... సుందరి సుబ్బారావుల అదృష్ట ఫలమో... పెళ్ళైన మర్నాడుదయం సుందరి తాతగారు స్వర్గానికి టిక్కెట్టుచ్చుకున్న తంతి వచ్చింది.

సుబ్బారావుకు వెర్రి కోపం, బాధ ఒకేసారిగా వచ్చినా... మరోవైపు రవ్వంత ఆనందమూ కలిగింది. ఎందుకంటే ఎంచక్కా హాయిగా, ఆనందంగా చల్లటి వాతావరణంలో వెచ్చ వెచ్చగా, మధురాతి మధురమైన దివ్యానుభవాన్ని పొందవలసిన తరుణం సెగలు, పొగలు, ఆవిర్లు వుక్కపోతల్లో వుక్కిరి బిక్కిరి అవడంలో జరిగిపోవడం ఎందుకో అతనికి నచ్చలేదు. అయితే పెళ్ళైంటూ జరిగిపోయిక ఆ అనుభూతిని పొందకుండా వుండవలసి రావడం మరోవైపు రంపపు కోతలా అనిపించిందతనికి.

సుందరి, సుబ్బారావుల పెళ్ళి జరిగి ఐదు నెలలు దాటింది. తొలిరేయి కోసం జీవితానికి సంబంధించిన మొట్టమొదటి మహత్తర మధుర మన్మథ రసాను భూతి కోసం... మధురోహల మల్లియలు పరిమళించే కమ్మని కమనీయ దివ్యానుభవం కోసం... పాపం సుబ్బారావు... యింకా ఎదురు చూపుల్లోనే కాలం వెళ్ళబుచ్చుతున్నాడు.

వయసు ఆరాటం మనసుతో చేసే పోరాటంలో... మనసు నెగ్గడం ఎంతో కష్టమైపోతోంది.

ఎదురు చూపుల్లో అలసిపోయిన సుబ్బారావును సేద తీర్చేందుకు అతని మామయ్య గిరీశం నుంచి లేఖ ఆ రోజే వచ్చింది...

పది రోజులు ముందుగానే ముహూర్తాన్ని తెలియ చేసినందుకు పరమానంద భరితుడయ్యాడు సుబ్బారావు.

కానీ యిప్పుడతనికి క్షణమొక యుగంలా గడుస్తున్నట్లుంది. మరి 'పది రోజులు గడవాలంటే' తలచుకుంటే సుబ్బారావు గుండె గుభేలుమంది.

"సుందరితో మరో పది రోజుల్లో..." ఆ వూహకే అతని మనస్సు ఎగిరి అద్దాల దబ్బాలోకి గెంటినట్లనిపించింది...

"రేయ్ సుబ్బా... నీ రొట్టె విరిగి తేనెలో పడే తరుణ మొచ్చిందిరా..." అతని అంతరాత్మ ఆప్యాయంగా తలపై నిమిరినట్లనిపించింది. అందమైన తన సుందరి దివ్య సుందర విగ్రహం అతని కళ్ళముందు నిలవగా... ఆనంద లోకాల్లో తేలిన అతని మనసు,

ఆఫీసులోని గోడ గడియారం 'ఠంగ్' మని ఒక్కటి కొట్టేసరికి... వీపు మీద ఎవరో చరిచినట్లుగా ఈ లోకంలో కొచ్చి... గబగబా పరుగు తీసి లీవ్ ఫాం మీద నాలుగు రోజులు కావలసిన డేట్స్‌కి వ్రాసేసి ఆఫీసర్ దగ్గరకెడితే... కిందా మీదా పడి వేడుకుంటే "మొద్దో..."అంటూ రెండు... రెండంటే రెండే రొండురోజులకు లీవ్ శాంక్షన్ చేసాడు.

తన పరిస్థితికి తనను తాను తిట్టుకోకుండా వుండలేక పోయాడు సుబ్బారావు.

అతి భారంగా అత్యంత దుర్భరంగా గడిచాయి ఆ పది రోజులు... బయల్దేరే రోజున ఓ గంట పర్మిషన్ చచ్చి చెడీ... సాధించి తిన్నగా బస్టేషన్‌కే దారి తీశాడు.

* * * * *

"ఏం బాబూ... సుబ్బా... ప్రయాణం బాగా జరిగిందా...!?" గుమ్మంలోనే ఎదురై అడిగాడు మామయ్య గిరీశం.

"ఆహా... చాలా దివ్యంగా జరిగింది మామయ్యా...!" చెప్పడం చెప్పాడు గానీ... ఆర్టీసీలో లాస్ట్ సీట్‌లో కూర్చుని చేసిన రెండు వందల కిలోమీటర్ల ప్రయాణం... మధ్యలో చీకట్లో చలిలో మూడుగంటల నిట్టనిలువు వెయిటింగూ... ఆ తర్వాత సర్వీసు బస్సులో నలభై కిలోమీటర్లు సీటు దొరక్క కిక్కిరిసిన జనం మధ్య యిరుక్కుపోయిన ప్రయాణం... ఆ పైన కాలి నడకన ముళ్ళు, యిసుక, బురదలతో నిండిన ఐదు కిలోమీటర్ల డొంక ప్రయాణం... అద్భుతమైన సినిమారీల్లా సుబ్బారావు కళ్ళ ముందు గిరగిరా దొర్లాయి.

"ఏవిటోయ్ అల్లుడూ... అంతదీర్ఘంగా ఆలోచిస్తున్నావ్... లే... లే... లేచి కాళ్ళు కడుక్కో..." గిరీశం పలకరింపుతో ఈలోకంలో కొచ్చాడు.

"లా... బావా... కాళ్లు కలుక్కో..." మూడేళ్ళ చిట్టి (మరదలు పిల్ల) ముద్దుగా ముద్దుగా పిలిచింది... స్టీలు చెంబుతో నీళ్ళందిస్తూ...

"సుందరి ఏం చేస్తున్నట్లబ్బా... కనిపించదేం..." తానుగా పైకి అడగాలంటే సభ్యత లాంటిదేదో అడ్డువచ్చి మెల్లగా లేచి కాళ్ళు కడుక్కుని తిరిగి అదే కుర్చీలో కూలబడ్డాడు...

పేరుకు మేనత్త కూతురే అయినా రాకపోకలూ, చనువులు మాత్రం వాళ్ళ మధ్యన తక్కువే... అందుకు కారణం కేవలం దూరభారాన వుండడాలు తప్ప మరేం లేదు. ఎప్పుడో ఎక్కడో బంధువుల యిళ్ళల్లో ఏదో పెళ్ళిళ్ళల్లో రెండు మూడు సార్లు కలుసుకోవడం సుందరీ సుబ్బారావుల మధ్య అదీ చాలా చిన్నతనంలో జరిగిందంతే...

అత్తయ్య తెచ్చిన కాఫీ అందుకుని చప్పరిస్తూ... అటూ యిటూ చూస్తూ సుందరి కోసం వెదకసాగాయి సుబ్బారావు కళ్ళు...

"ఉద్యోగం... అదీ ఎలా వుందిరా నాయనా...! ఒంటరి గాడివి ఎల్లా అవస్థ పడిపోతున్నావో... ఏమో..." కొంచెం బాధగా అందామె.

"అవునత్తా... యిప్పటికైనా నా బాధ నీకన్నా అర్థమైనందుకు నాకు చాలా సంతోషంగా వుందత్తా..." సమయస్ఫూర్తిగా అన్నాడు సుబ్బారావు.

"అది కాదురా బాబూ! మేం మాత్రం ఎందుకు అనవసరంగా జాప్యం చేస్తాం చెప్పు... మీ సుఖసంతోషాలేగా మేం కోరుకునేది... ఇంద... లేచి త్వరగా స్నానం చేసిరా నాయనా... వంట సిద్ధంగా వుంది..." అంటూ రెండు టవల్స్ అందించింది.

అవి తీసుకుని... బాత్రూమ్ వైపు నడుస్తూ...

"సుందరికేమైందసలు... నన్నేమైనా సర్‌ప్రైజ్ చేయాలను కుంటోందా ఏంటి తలంటు పోయడానిక్కానీ బాత్రూమ్‌లో రడీగా వుందేమో..."తనలో అనుకుంటూ మెల్లగా తలుపు తీసి ఓరగా తలుపుచాటుకు చూసాడు. పాపం నిరాశే ఎదురైంది.

సబ్బు కోసం చూస్తే జాడలేదు... "కొత్త సబ్బు బిళ్ళతో కొద్దిసేపట్లో ప్రత్యక్షమౌతుందేమో..." అనుకుంటున్నంతలో...

"బావా... సబ్బు..." మెల్లగా అందించి చల్లగా తుర్రుమంది చిట్టి...

సుబ్బారావుకు తిక్కరేగినట్లయింది.

"పిచ్చి సుందరీ... తిక్క సుందరీ... నేనొచ్చి గంటైనా దిక్కు తోచక బిక్క మొఖం వేసుకు చూస్తుంటే నీకు తమాషాగా వుంది కదూ... దమ్ముంటే ఈ బాత్రూమ్‌లోకి రా... చెప్తా... సుబ్బారావని తెలుసులే... రాత్రికి నేనే నీ దగ్గరికొస్తానుగా అప్పుడు పడ్తాను నీ భరతం... మీ అమ్మ వద్దంటే నీ బుద్దేమైందట... ఏదో వుపాయంగా దొంగచాటుగా ఈ బాత్రూమ్‌లోకి యిప్పుడు నువ్వు వస్తుంటే ఎంత మజా అందించే వాణ్ణి... ఛ... ఛ... యూ ఆర్ ఫూల్... రియల్లీ... నో... నో... నువ్వు కాదు... నేను... నేనే ఫూల్‌ని... నిన్ను కావాలని ఏరికోరి కట్టుకున్నందుకు... నేను ఫూల్‌ని... డామిట్..."

బిగించిన పిడికిలికి గోడ తగిలే సరికి తేలుకుట్టిన దొంగలా "అబ్బా..." అని మెల్లగా అనుకుని చేతులు రుద్దుకుంటూ...

"పోనీలే సుందరీ... యిప్పుడు మాత్రం మించిపోయిందేముంది. నీ సోగ కనుల నాకై నింపిన ప్రణయ నిధులను నే దోచుకో లేకపోను... నీ లేలేత అధరంపు సొంపుల నింపిన అమృత భాండాన్ని ఆరగించకపోను... నిన్ను ఆసాంతం నా సొంతం చేసుకోలేకపోను... ఆ సమయం అతి చేరువలోనే వుందిలే... యింతగా వూరించే నిన్నూ... నిన్నూ... ఏం చేస్తానో తెలుసా..." లోలోన అనుకుంటూ ఎదురుగా వున్న బకెట్ ఎత్తి దిమ్మరించుకున్నాడు... ఆ నీళ్ళు మోతాదుగా వెచ్చగా




"ఈ పల్ల గాలి తెరలు పైకి విసరి...
నాపైకి విసరి నీడ నీవున్నావు సుందరీ...
నన్నేల గన రాకున్నావు... పరవ సుందరీ...
నాకేల... గాన రాకున్నావు... ప్రియ సింధూరి... సుందరీ...
ఏ మాపులోపులో నేను దాగుంటాను...
కరుణించ రావే... నన్నేలరావే...
కమల విమల నయన సుందరీ...!
నా హృదయ మంజరీ...! ఓ నా దివ్య సుందరీ...!"

"రేయ్... రేయ్... సుబ్బారావూ...; ఏమిట్రోయ్... రసవత్కావినై ప్రణయ గీతాలు వ్రాసేలాగున్నావే..." అంతరాత్మ సన్నగా నవ్వుతూ వెక్కిరించి నట్లనిపించిందతనికి.

యింతలో ఏదో దభీమని చప్పుడైతే తిరిగి చూసాడు సుబ్బారావు... పిల్లి... ఫాను మీద దూకింది. ఆ పిల్లి మహిమ ఏమిటో ఫాన్ తిరగనారంభించింది... పిల్లికి మనసారా థాంక్స్ చెప్పి ఫుల్ స్పీడ్‌లో ఫాన్ పెట్టుకుని గోడ వైపు తిరిగి పడుకుని గోడ స్థానంలో తన సుందరి నూహించుకుని మెల్లగా...

"సుందరీ... నీకు మాత్రం నన్ను చూడాలని... నాతో మాట్లాడాలని... నా ఒళ్ళో, నా ఎదపై వాలి హాయిగా మత్తులో తేలిపోవాలని లేదా...! ఎందుకిలా నాకింతటి ఎదురు చూపులు...

వుండడంతో మొత్తానికి ప్రాణాల్తో బతికి బయటపడ్డాడు సుబ్బారావు.

భోజనం దగ్గర కూడా విరాశే ఎదురుచుక్కైంది సుబ్బారావుకి ... సుందరిని చూడాలన్న కోరిక కట్టలు తెంచుకున్న నీరులా మనసు నుండి బయట పడాలని చూస్తోంది.

"ఆశ పడకే మనసా... ఊరక ఆవేశపడకే మనసా...
ఆశ విరాశే అయ్యిన వేళ... ఏమి చేసెదో... మనసా...
నీవేమి చేసెదో మనసా..." రేడియోలో వస్తున్న పాట సుబ్బారావుకు తనను వెక్కిరిస్తున్నట్లు తోచింది...

ఎలాగోలా భోజనం కానిచ్చి చిట్టి చూపిన రెస్ట్ రూమ్‌లోకి దారి తీసాడు.

వర్షాకాలమైనా ఎండ ఎందుకలా మిడిసి పడుతోందో సుబ్బారావుకు అర్థం అవలేదు...

టేబుల్ ఫాన్ కనిపించేసరికి ప్రాణం లేచొచ్చినట్లయి స్విచ్ ఆన్ చేశాడు... కాని అది తిరగలేదు... లైట్ వేస్తే వెలిగింది... చేసేది లేక కిటికీ వైపు నడిచి బయటికి చూస్తు సుందరి గురించే ఆలోచించ సాగాడు.

మెల్లగా ఓ చిరుగాలి పొర చల్లగా తాకేసరికి అతని మనసు మనసులోనే... పాట పాడుకోసాగింది.

